# జమీన్‌రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 18
స్థాపితం: 1930
సంపుటి: 57 సంచిక: 31
1-8-1986
శుక్రవారం
12 పేజీలు రూపాయి


## ఉరుములేని పిడుగుపాటు- ఎమ్మెల్యేల తిరుగుబాటు!

జిల్లాలోని తెలుగుదేశం ఎమ్మెల్యే లందరూ ఒక్కసారిగా తిరుగుబాటు చేశారు. రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిపై ఉరుములేని పిడుగు వలె విరుచుకొని పడ్డారు. 28 తేదీ హైదరాబాదులో సాక్షాత్తు నందమూరి తారకరాములవారి సన్నిధిలో, చంద్ర బాబునాయుడు సాక్షిగా జరిగిన ఈ 'విప్లవం' రెవిన్యూ మంత్రి నవనాడు లనూ క్రుంగదీశాయని ప్రత్యక్షసాక్షులు చెప్తున్నారు.

జిల్లా రాజకీయాలలో ఇంతటి సంచల నాత్మక పరిణామం సంభవిస్తుందని ఎవరూ ఊహించలేదు; ఆశించనుకూడా లేదు. 85 అసెంబ్లీ ఎన్నికలనాటినుంచి జిల్లా రాజకీయాలలో ఎంతటి స్తబ్ధత రాజ్యం చేసిందో అందరూ ఎరిగినదే! జిల్లాకు ఒక్కడేమంత్రి, ఒక్కడే నాయకు డన్నట్లు వుండింది పరిస్థితి. జి.ప, అధ్య క్షత నుంచి, పి.పి నియామకం వరకు



ఏకాకేనా?

ప్రతిదీ కోటనుంచి విడుదలయ్యే ఫర్మా నాల ప్రకారమే జరిగాయింతకాలం; లింగు లింగుమంటూ ఒక్కడే ఎమ్మెల్యే మిగిలిన ఆనం వర్గం అన్నివిధాలా నీర సించడంతో, నల్లపరెడ్డికు ఎదురేలేకుండా పోయింది; రాజకీయం వన్‌వే ట్రాఫిక్ కాబట్టి. తక్కిన నలుగురు అధికారపార్టీ ఎమ్మెల్యేలు గూడా వారి అడుగుల్లోనే అడుగులు వేస్తూ నడిచారు.

అటువంటిది, పరిస్థితి ఒక్కసారి తారుమారైపోయింది. సర్వేపల్లి, గూడూరు, సూళ్ళూరుపేట, వెంకటగిరి ఎమ్మెల్యేలు శ్రీ ఈదూరు రామకృష్ణా రెడ్డి, బల్లి దుర్గాప్రసాద్, మనెనంబేటి మణెయ్య, భాస్కరసాయికృష్ణయాచేంద్ర మూకుమ్మడిగా మంత్రికి గుడ్‌బై చెప్పి, బోర్డు త్రిప్పేశారు. ఈ పథకం ఎన్నాళ్ల క్రితం పన్నారో తెలియదుకాని, ఆఖరి నిముషంవరకు బయటకు పొక్కకుండా గోప్యంగా వుంచారు. మండల ఎన్నికల

—తరువాత 7వ పేజీలో

## స్వాతంత్ర్య యోధుడు, గాంధీ యుగపు కాంగ్రెస్ వాది బొమ్మా శేషురెడ్డి కన్నుమూత!

స్వాతంత్ర్య పోరాటపు తొలియోధు లలో ఒకరు, గాంధీ యుగం నాటినుండి కాంగ్రెస్‌వాది అయిన బొమ్మా శేషురెడ్డి గారు (86) 29 తేదీ సాయంత్రం నెల్లూరులో కన్నుమూశారు. ఆయనకు ధర్మపత్ని, ఐదుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

శేషురెడ్డిగారు తుది నిశ్వాసం వరకు ఆరోగ్యంగా వున్నారు; మామూలుగా తిరుగుతూ, అన్నిపనులు చూచుకుంటూ, అందరితో మాట్లాడుతూ వుండినారట. ఆకస్మాత్తుగా గుండె చలనం ఆగి పోయింది పండిన పండువలె రాలి పోయారు. ఒక్కరోజు మంచంపట్టకుండా, ఏ ఒక్కరి సేవలు అందుకోకుండా దాటి



పోయిన శేషురెడ్డి ధన్యాత్ముడు, పుణ్యాత్ముడు!

1920 లోనే గాంధీజీ పిలుపునందు

—తరువాత 7వ పేజీలో


## శ్రీ వెంకటరమణ రియల్ ఎస్టేట్

ఫోన్ : 4960 — వెంకటరమణ బిల్డింగ్స్ పొగతోట, నెల్లూరు. — గ్రామ్స్ : "BGR"

అందరికి అందుబాటులో, సులభవాయిదాల పద్ధతిలో ఇండ్ల స్థలములు. మా గృహకల్ప పథకములో చేరండి.

నెల 1.కి రూ. 125 లు వంతున 52 నెలలు మాత్రమే! — ప్రతినెల 10వ తేదీన మా ఆఫీసునందు డ్రా జరుగును.

డ్రాలో గెలుపొందినవారు తదుపరి వాయిదాలు చెల్లించనక్కరలేదు. మా ఈ గృహకల్ప పథకములో 400 ప్లాట్లు కలవు. 400 ఇండ్లతో సుందరమైన నగరముగా వెలయనున్నది. ప్లాట్లు నెల్లూరుకు సమీపములోని కాకుటూరు F C I గోడౌన్లవద్ద ట్రంకురోడ్డుకు పడమరవైపున వున్నవి.

ఈ ప్లాట్లకు అతిదగ్గరలో APSRTC వారు మూడు జిల్లాలకు సంబంధించిన గ్యారేజి కోట్ల రూపాయలతో నిర్మించనున్నారు. ఈ ప్లాట్లు జి.ఎన్.టి. రోడ్డుకు అతిదగ్గరలో వుండి ప్రతి పావుగంటకు బస్సు సౌకర్యము కలిగియున్నది. ఈ ప్లాట్లకు దగ్గరలో శివాలయమున్ను, దర్గాయున్నూ కలవు. ఈ ప్లాట్లలో 60 అ. 33 అ. 30 అ. వెడల్పుగల మూడు రకాల విశాలమైన రోడ్లు కలవు. ఒక్కొక్క ప్లాటు 60'×40' కొలతలు 33⅓ అంకణములు వైశాల్యము కలిగియున్నది. మీకు కోరిన ప్లాటు రూ. 500/-లు డిపాజిట్టు చేసి రిజర్వు చేసి కొనవచ్చును. మీ తీరిక సమయములో ప్లాట్లు వద్దకు వెళ్ళి చూచుకొని రావచ్చును. మా రియల్ ఎస్టేటు రోడ్లకు యిరుప్రక్కలా ప్రతి పది అడుగుల దూరములో ఒకచెట్టు లెక్కను నాటించి యివ్వగలము. కానగ, తురాయి, వేప మరియు జామాయిలు చెట్లు పుష్ప, ఫలవృక్షములు వేయనున్నాము. ఈ 400 ప్లాట్లకు చుట్టుప్రక్కల చెట్లునాటి బాగుగా అభివృద్ధిపరచి ప్లాట్లు మీకు స్వాధీనము చేయుగలము.

మీరు ప్రతినెల రూ. 125/-లు చెల్లించు అవకాశము లేనియెడల ముందుగా ఒకేపర్యాయము రూ. 6500/-లు చెల్లించిన వెంటనే మీకు కోరినవారి పేరుతో కోరిన ప్లాట్లు రిజిష్టరు చేయించి యివ్వగలము. మీరు చెల్లించిన రూ. 6500/-లు స్కీము ఆఖరున మీకు వాపసు యివ్వగలము. మధ్యలో మీకు ప్రైజు వచ్చినచో అరోజే వాపసు యివ్వబడును.

గవర్నమెంటు ఉద్యోగస్థులకు యిది మంచి అవకాశము. ఈ ప్లాట్లకు కల్పింపబడిన ప్రాథమిక సౌకర్యములు స్కూలు, దేవాలయము, వైద్యశాల, పోస్టాఫీసు పార్కులకొరకు స్థలం కేటాయించబడినది.

N.B. : ప్లాటుకు సంబంధించి తుది నిర్ణయము మేనేజిమెంటు వారిదే.

15-8-86 తేదీన ప్రథమ డ్రా జరుగును

బి. గంగాధరరెడ్డి
మేనేజింగ్ పార్టనరు
మరియు భాగస్తులు

1) న్యాయ సలహాదారు : ఎం. కృష్ణప్రసాద్ B.A., LL.M. అడ్వకేటు-కస్తూరిదేవి నగర్-నెల్లూరు.
2) డాక్యుమెంటు రైటరు : ములుమూడి బాలసుబ్రహ్మణ్యం (మణి) B.Com., కస్తూరిదేవి నగరు-నెల్లూరు.

# నిరంతరం ప్రవహించే కవితాధార శ్రీ నాగభైరవ

కొన్ని దశాబ్దాలుగా ఆంధ్ర సాహితీ నందనంలో తన కవితామధు సౌరభాలు వెదజల్లుతూ సహృదయుల హృదయాలను అలరిస్తున్న శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు తెలుగు పాఠకలోకానికి సుపరిచితులు. అర్పమైన అభ్యుదయకవిగా- ఆంధ్ర సాహిత్య చరిత్రలోనే అనిదం పూర్వమైన అపూర్వప్రయోగంగా వేనోళ్ల కొనియాడబడుతున్న 'కవన విజయం' సాహితీరూపకానికి కర్తగా ఆయన నను అందరూ ఎరుగుదురు. వారు ఈ సంవత్సరం "యార్లగడ్డ వెంకన్నచౌదరి రాజలక్ష్మీ కళాపీఠం" వారి అవార్డును అందుకుంటున్న శుభసందర్భంలో వారిని అభినందిస్తూ, వారి సాహిత్యకృషిని మరోసారి మననంచేసుకోవడం సముచితమని ఈ ప్రయత్నం.

అనుభూతిలో పండించుకున్న ఆనందంకానీ, ఆవేదనకానీ, చదువరుల హృదయాల్లో ఆవిష్కరించేశక్తి ఒక్క కవికి మాత్రమే వుంది ఈ లోకంలో. అయితే ఈనాడు ఆంధ్రదేశంలో ఎక్కడ రాయివిసిరినా 'కవిపైనే' పడే ప్రమాదం వుంది. కవిత్వంపేరుతో పేజీలలో- కాదు- కేజీలలో పేరుకుపోయే వరుసచూచి పాఠకుడు హడలెత్తిపోయి, ఏది కవిత్వమో తెల్సుకోలేనిస్థితిలో- ఆ గజిబిజిలో- ఆ గందరగోళంలో కవిత్వం

నాగభైరవ
కోటేశ్వరరావు
సాహిత్య కృషి.
★ ఒక సమీక్ష ★

శ్రీ వెన్నెలకంటి
రాజేశ్వరప్రసాద్

చదవడం మానేసే ప్రమాదం ముంచుకొస్తుందని గుర్తించి- సగటు మనిషి స్థాయిలో ఈ శతాబ్దపు సాహిత్య ఉద్యమాల స్వరూపస్వభావాల వ్యంగ్యంగా విశ్లేషిస్తూ- కవిత్వప్రయోజనాలను నిరూపించి- నిర్వచించే రసవత్తరమైన సాహితీ రూపకం 'కవనవిజయం'. అది నిజంగా కవనవిజయమే. ఈ రూపకంతో శ్రీ నాగభైరవ ఆంధ్ర సాహితీరంగంలో అపూర్వమైన సంచలనాన్ని సృష్టించారు. ఈ రూపకం దేశంలోని నలుచెరగులా వాడవాడలా ప్రదర్శితమై అశేష ప్రజాదరణకు పాత్రమైంది.

ఈ కవన విజయం కల్పించడానికి పూర్వమే నాగభైరవ ఎన్నో మంచి గ్రంథాలు వెలువరించారు. వారి కృతు



నాగభైరవ

లలో మొదటిది 'రంగాజమ్మ'. అది ఓ చారిత్రక గేయకథాకావ్యం. ఆద్యంతమూ అందంగా, రససిక్తంగా సాగిన ఈ కావ్యంలో రంగాజమ్మ- విజయరాఘవ నాయకుల జీవితాలను ప్రణయపర రమణీయంగాచిత్రించారు మాత్రాఛందస్సులపై నాగభైరవకుగల అధికారానికి ఇది మచ్చు. సకలకళాసరస్వతి సరసశృంగార రసాధిదేవత అయిన రంగాజమ్మ మరణం ఈకావ్యంలో కరుణరసావిష్కరణానికి పరాకాష్ఠ. కావ్యం చదివిన సహృదయులెవరూ కంటతడిపెట్టక మానరు.

అనంతరం వారువ్రాసింది ఉప్పెన గాథ. 1969 లో వచ్చిన తుఫాను భీభత్సాన్ని శతసంకలనం దాదాపు కరిణామాలను దయనీయంగా వర్ణించిన గేయకావ్యం. ఈ రెండు కావ్యాలు మినహాయిస్తే- మిగిలిన నాగభైరవ రచనలన్నీ అభ్యుదయ భావస్ఫోరకాలే. ఆకాశపు దారులంట హడావిడిగ వెళ్లిపోయే కవితా జగన్నాథరథం భూమార్గంపట్టి 1943లో అభ్యుదయ రచయితల సంఘంగా ఉద్యమించింది. అనుహోద్యమంలో ఆకులు రాలినచెట్లు, తెగిపోతెగినవీణా విరహవేదన -వీటిని వస్తువులు- ప్రేయసి మెల్లకన్నుపై పద్యాలు అల్లడం కట్టిపెట్టి- తరతరాల

-కొరవ 10 వ పేజీలో


# గ్రోమోర్ 28-28-0తో బంగారు పంటలు పండించండి

## దుక్కిలో వేయడానికి పైరుమీద మొదటి చల్లికకూ, అత్యంత ఉత్తమమయిన రసాయన ఎరువు.

రసాయన ఎరువు అనేది పైర్లకు పోషక ఆహారాన్ని ఇవ్వాలి. పైర్లకు అది అధికంగా వినియోగపడాలికూడా. నత్రజనీ, భాస్వరమూ 1:1 వంటి అతి శ్రేష్ఠమయిన నిష్పత్తిలో, అంటే సరిసమాన ప్రమాణాలలో మీకు లభించేది ఒక్క గ్రోమోర్‌లోనే. వరి సేద్యంలో దుక్కిలో వేసుకోడానికి, పైరుమీద మొదటి చల్లికకూ గ్రోమోర్ అసాధారణ ప్రతిభగల ఎరువు మిరపకూ, ప్రత్తికీకూడా గ్రోమోర్ నుంచి ఎంతో ఎక్కువ మేలు ఉంది.

ఫలసాయం మరింత ఎక్కువ రాబట్టడానికి -గ్రోమోర్

### గ్రోమోర్ 28-28-0లో నత్రజని

నత్రజని రెండు రూపాలలో. 'అమైడ్' గా 68 శాతము, 'అమోనికల్' గా మిగతా 32 శాతమూ ఉంటుంది. అమోనియంఫాస్ఫేట్ గుళికలలో 'అమైడ్' నత్రజని అతి దృఢంగా పొదగబడి ఉంటుంది కాబట్టి ఏ విధాన కూడా అది నష్టమయే ప్రసక్తి లేదు-కాగా పైరు ఎదుగుతుండగా నత్రజని క్రమక్రమంగా పైరుకు ఎక్కువ కాలంపాటు లభ్యమవుతూ ఉంటుంది. 'అమోనికల్' నత్రజని అట్లాకాక ఎరువు చల్లిన వెనువెంటనే పైరుకు ఉపయోగపడుతుంది. అంటే కొంత నత్రజని వెంటనే దొరికేట్టూ, మరికొంత పైరు పెరిగే దశలో క్రమక్రమంగా ఎక్కువ కాలంపాటు లభ్యమయేట్టు ఉంటుంది. అపురూపమైన ఇటువంటి పొదుపు ఒక్క గ్రోమోర్‌లోనే ఉన్నది.

### గ్రోమోర్ 28-28-0లో ఫాస్ఫేటు

నీటిలో కరిగే శాతం 90 వరకూ ఉంటుంది. నత్రజనితో మిశ్రమం అయి ఉండడంవల్ల, నీటిలో కరిగే స్వభావం ఎక్కువ కాలం ఉంటుంది. పైరుకు భాస్వరం ఎక్కువ కాలం పాటు అందుతూనే వస్తుంటుంది కాబట్టి అది ఎక్కువ దిగుబడికి దోహదం చేస్తుంది.

ఏదయినా, రసాయన ఎరువు కొనేప్పుడు సరుకు నాణ్యతే మీకు ప్రధానం.

నత్రజని, భాస్వరం పోషక పదార్థాల అత్యుత్తమ సమన్వయం మీకు లభించేది ఒక గ్రోమోర్‌లోనే.

బంగారు పంటల విషయంలో ఉపేక్ష ఎన్నడూ తగదు. పద్దెనిమిదేళ్లుగా ఆంధ్రదేశమంతటా గ్రోమోర్ రైతులు వాడుతూ వస్తున్న విధంగా, మీరూ, గ్రోమోర్ 28-28-0 వి వాడండి.




కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాదు-500 003



కె. నాంచారయ్య
గుడ్లవల్లేరు మండలం
కృష్ణా జిల్లా-521 356
బంగారు పంట
ఎకరాకు 3000 కిలోల ధాన్యం



ఎ. ఆర్. రామబ్రహ్మం
గుడివాడ మండలం
కృష్ణా జిల్లా
బంగారు పంట
ఎకరాకు 1,800 కిలోల ప్రత్తి




కవ్వి అప్పారావు
దాకవరం తాలూకా
విశాఖపట్నం జిల్లా
బంగారు పంట
ఎకరాకు 50 టన్నుల చెరకు



గ్రోమోర్
28-28-0



OBM 9093 TG

చేనుకు చేవ, రైతుకు రొక్కం - గ్రోమోర్



ఉన్నతమూ ఉదాత్తమూ అయిన వ్యక్తిత్వంతో
అకుంఠిత ప్రజాసేవాతత్పరతతో
పదిహేను సంవత్సరాలు పార్లమెంటు సభ్యుడుగా
అమలిన ప్రజాజీవితం గడిపి
అశేష ప్రజల ఆదరాభిమానాలకు పాత్రుడైన

# స్వర్గీయ డి. కామాక్షయ్యగారు

భౌతికంగా మనకు దూరమై 3-8-86 తేదికి
నాలుగు సంవత్సరాలు నిండుతూంది.
ఈ నాల్గవ వర్థంతి సందర్భంగా
వారి దివ్యస్మృతికి ఇదే మా

శ్రద్ధాంజలి.

—బంధుమిత్రులు.

---

దివ్యస్మృతి



ఏడవ వర్థంతి 4-8-86

# గడి నరసారెడ్డి

## సప్తమ వర్థంతి

నీ జ్ఞాపకాలను తలచుకొని, నీవులేని ఈ లోకం నుండి
నీ ఆత్మశాంతికై చిరకాలము జన్మరాహిత్యముగా నీవు
దైవసన్నిధిన వుండవలెనని అనుక్షణమూ ప్రార్థిస్తూ ...

గడి వెంకటసుబ్బారెడ్డి,
సీతారామమ్మ.
తల్లిదండ్రులు

మరియు

బంధుమిత్రులు, అన్నారెడ్డిపాళెం.

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రకాశకుడు నెల్లూరు శ్రీరామమూర్తి. జమీన్‌రైతు ప్రెస్. 17/170. తిప్పరాజువారి వీధి. నెల్లూరు-524001